# సూర్యాపేటలో శంకర్ దాదా MBBS..

## ఫోర్జరీ సర్టిఫికేట్లతో డాక్టర్లు, రేడియాలజిస్టులు.. బయటపడిన బాగోతం




హైదరాబాద్ పెన్ పవర్:ప్రస్తుత సమాజంలో విద్య, వైద్యాన్ని వ్యాపారం చేసి డబ్బులు దండు కోవడం పరిపాటి అయ్యింది. ప్రాణాలు కాపాడే దేవుళ్లుగా చూసే డాక్టర్లు.. అసలు డాక్టర్లే కాదని తెలిస్తే ఎలా ఉంటుంది పరిస్థితి. ఎలాం టి మెడిసిన్ కోర్సులు చదవకుండా డాక్టర్లుగా చలామణి అయితే వారిని ఏమనాలి. అప్పట్లో వచ్చిన శంకర్ దాదా ఎంబీబీఎస్ సినిమాలోనైనా ఫ్రాడ్ చేసి పరీక్ష రాసేందుకైనా ప్రయత్నిస్తారు. కానీ వీళ్లు ఏ పరీక్ష రాయకుండా

-4లో


# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం | 25 ఏప్రిల్ 2025 | పేజీలు 8


# కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌కి...

# షోకాజ్ నోటీసులు

## హైకోర్టు ఉత్తర్వుల మేరకు.. దుండిగల్ మున్సిపల్ కమిషనర్ నోటీసు జారీ..

- బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో ఫంక్షన్ హాల్‌తో వ్యాపారం..
- దుండిగల్ తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యం..
- పిటిషనర్ మాజీ సర్పంచ్ శివునూరి సుజాతా హైకోర్టును ఆశ్రయించి రిట్‌పిటిషన్..
- అక్రమ వ్యాపారంపై 4 వారాల గడువుతో చర్యలకి మున్సిపల్‌ని ఆదేశించిన హైకోర్టు..
- కమ్మసంఘం ఫంక్షన్ హాల్ ప్రెసిడెంట్‌కి మున్సిపల్ షోకాజ్ నోటీసులు..
- హైకోర్టు ఆదేశాల మేరకు ఫంక్షన్‌హాల్ ప్రస్తుత ప్రెసిడెంట్ బొడ్డు రవిశంకర్‌కి నోటీసు జారీ..
- మున్సిపల్ యాక్ట్ 2019, జీవో ఎంఎస్ 168 నిబంధనలు ఉల్లంఘనపై చర్యలకు సిద్ధం..

ప్రభుత్వ భూమిలో "కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ నిర్మించి" వివాహాది శుభకార్యాలకు అద్దెలు వసూళ్ళు చేస్తూ.. వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తున్నారనే ఆరోపణలతో బహుదూర్‌పల్లి మాజీ సర్పంచ్ "శివునూరి సుజాత శ్రీహరి" గత నెల ఫిబ్రవరి 6న మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కి, దుండిగల్ గండిమైసమ్మ మండల తహశీల్దార్‌కి, దుండిగల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఫిర్యాదు దారులు సుజాత హైకోర్టును ఆశ్రయించారు. మాజీ సర్పంచ్ సుజాత అభ్యర్థనను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు నాలుగు వారాల గడువుతో సంబంధిత అక్రమ వ్యాపార లావాదేవీలు కొనసా గిస్తున్న సంబంధిత నిర్మాణంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి కె.లక్ష్మణ్ దర్మాసనం ఆదేశాల మేరకు, ఈనెల 19న నోటీసులు సిద్దం చేసి, కమ్మం సంఘం ఫంక్షన్ హాల్ ప్రస్తుత ప్రెసిడెంట్ బొడ్డు రవిశంకర్‌కి అందజేయడానికి తీవ్రంగా ప్రయత్నించినా..రవిశంకర్ అందుబాటులోకి రాకపోవడంతో చివరికి ఏప్రిల్ 22న వాట్సప్‌లో నోటీసులు పంపించి ఫోన్‌లో సమాచారం ఇచ్చారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 24:




-2లో

# భారతీయ ముస్లింలకు అసదుద్దీన్ ఒవైసీ పిలుపు, పాకిస్తాన్‌పై ఆగ్రహం

- పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా అసదుద్దీన్ ఒవైసీ పిలుపు
- శుక్రవారం నల్ల రిబ్బన్లతో ప్రార్థనలకు ముస్లింలకు సూచన
- ఇస్లాం శాంతికి చిహ్నం, దాడులను సహించదన్న ఒవైసీ
- రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష భేటీ
- సమావేశానికి హాజరైన ఒవైసీ, ఉగ్రవాదంపై పోరుకు మద్దతు ప్రకటన



-4లో

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు

- మహేశ్వరం నాగారం భూదాన్ భూముల్లో అక్రమాలు జరిగాయంటూ హైకోర్టులో పిటిషన్
- ఐఏఎస్, ఐపీఎస్‌ల బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు అంటూ ఆరోపణలు
- వివాదాస్పద భూమిపై లావాదేవీలు నిలిపివేయాలని కోర్టు ఆదేశం
- ప్రభుత్వం, సీబీఐ, ఈడీ, ప్రతివాదులకు నోటీసులు జారీ
- తదుపరి విచారణ జూన్ 26కు వాయిదా

-2లో

హైదరాబాద్ పెన్ పవర్:రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం పరిధిలోని భూదాన్ భూములకు సంబంధించిన వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ భూముల్లో అక్రమాలు జరిగాయని, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపిస్తూ దాఖలైన



# కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌కి.. షోకాజ్ నోటీసులు..

OFFICE OF THE MUNICIPAL COUNCIL
DUNDIGAL, MEDCHAL-MALKAJGIRI DISTRICT, TS

Lr. No.57/UC/DUN/TPS/2025 Date: 19/04/2025

**NOTICE**

To,
Kamma Sangam Function Hall
Rep by its President Mr. Boddu Ravi Shankar Rao
Sainath Society, Bahadurpally village
Dundigal Gandimaisama Mandal
Medchal-Malkajgiri District

Sub: Issuance of show cause notice as to why the building (function hall) of Kamma Sangam, situated in the land in Sy No.227 situated at Bahadurpally village under the limits of Dundigal Municipality as illegal construction, and take action against the said building under the provisions of TS Municipalities Act 2019 and building rules in G.O.Ms No.168 dated 07/04/2012 – Regarding

Ref: 1. Orders of the Hon'ble High Court of Telangana in WP No.6976 of 2025 dated 06/03/2025
2. Representation dated 06/02/2025

***

Whereas the petitioner named S. Sujatha, W/o. S. Srihari filed a writ petition vide WP No.6976 of 2025 before the Hon'ble High Court of Telangana, against the Dundigal Municipal Council and others alleging the inaction on the part of the respondent No.1 to 4 in taking action against the Kamma Sangam Function Hall by considering her representation dated 06/02/2025 as illegal, arbitrary etc.

Whereas the Hon'ble High Court of Telangana was pleased to dispose of the said writ petition vide its orders dated 06/03/2025 directing the 3rd respondent Municipal Commissioner to consider the representation dated 06/02/2025 submitted by the petitioner in respect of subject site and if the allegations by the petitioner are found to be correct, the action shall be taken against the 5th respondent Kamma Sangam function hall in accordance with the procedure laid down under the Act, by putting the petitioner and 5th respondent on notice and affording them an opportunity of hearing and giving liberty to the 3rd respondent to obtained required information from the 4th

1

respondent Tahsildar and to complete the said exercise within four weeks from the date of receipt of copy of the order.

Whereas a representation dated 06/02/2025 made by the petitioner stating that during her tenure as a Sarpanch of Bahadurpally village, she had filed a writ petition vide WP No.22900 of 2004 for illegal encroachment of Government land in Sy No.227/1 and a direction was given by the Hon'ble High Court to the Joint Collector, and the Joint Collector after due enquiry given observation vide proceeding No.E5/5365/2001 dated 09/09/2009 stating that the land in Sy No.227/1 is a Government land and no permissions shall be given. Further stating that on perusal of proceeding No.B/528/2024 dated 05/07/2024, the Tahisildar of Gandimaisamma Dundigal Mandal had issued a letter to Kum. Gaddam Sahithi Reddy stating that the land in Sy No.227 an extent of 353.35 Gts., classified as poramboke, further stating that the Kamma function hall is unauthorized construction and collecting huge amounts and requested to take immediate action to remove it and take the possession of the lands.

Whereas in view of the orders of the Hon'ble High Court in WP No.6976 of 2025, the undersigned Commissioner inspected the subject building (function hall) known as Kamma Sangam Function Hall which is said in the land in Sy No.227 and verified the records *available with the municipality* and accordingly found that the subject Kamma Sangam building (Function Hall) situated in the land in Sy No.227, does not have any construction permission and prima facie the land in Sy No.227 is the Government land.

In view of the circumstances above, the present show cause notice is issued as to why the said Kamma Sangam building (Function Hall) shall not be considered as an illegal construction and therefore, shall not take action against the said Kamma Sangam building / Function Hall under the provisions of TS Municipalities Act, 2019 and building rules in G.O.Ms No.168 dated 07/04/2012 within 7 days after receipt of this notice, failing which the further action shall be initiated basing on the material available with the Dundigal Municipality.

Municipal Commissioner
Dundigal Municipality
Medchal-Malkajgiri District

## చర్యలు ఎందుకు తీసుకోకూడదు..?

హైకోర్టు ఆదేశానుసారం దుండిగల్ మున్సిపల్ అధికారులు, పిటిషనర్ సుజాత పేర్కొన్న అంశాలను ప్రాథమికంగా దర్యాప్తు నిర్వహించిన మున్సిపల్ సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలోని "కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ని" అక్రమ నిర్మాణంగా ఎందుకు పరిగణించ కూడదో వివరిస్తూ ఫంక్షన్ హాల్ నిర్వాహకులు ప్రస్తుత ప్రెసిడెంట్ బొడ్డు రవశంకర్‌కి, దుండిగల్ మున్సిపల్ షోకాజ్ నోటీసు జారీచేసింది.. ఏమైన అభ్యంతరాలు, లేదా ఆధారలు ఉంటే 7 రోజుల్లో సమర్పించాలని సూచనలు చేస్తూ నోటీసు ఇచ్చింది.. మున్సిపల్ చట్టం, 2019 మరియు జీవో ఎంఎస్ నెం.168 భవన నియమాల ప్రకారం కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌పై చర్యలు ఎందుకు తీసుకోకూడదు తెలియజేయాలని, లేదంటే 7 రోజుల తర్వాత మున్సిపల్ చర్యలు చేపట్టనున్నట్లు నోటీసులో పేర్కొన్నారు..

## మున్సిపల్ రికార్డులో ఎలాంటి అనుమతి లేదు..

సర్వే నెం.227 భూమిలో నిర్మించిన కమ్మ సంఘం ఫంక్షన్ హాల్ భవనాన్ని హైకోర్టు ఉత్తర్వులతో తనిఖీ చేపట్టిన అధికారులు..! మున్సిపల్‌కి అందు బాటులో ఉన్న రికార్డులను పరిశీలించగా కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌కు ఎటువంటి నిర్మాణ అనుమతులు లేవని నిర్ధారించారు.. ప్రాథమిక విచాంణలోనూ సర్వే నెం.227 ప్రభుత్వ భూమిగానే కనుగొన్నట్లు నోటీసులో పేర్కొన్నారు..

## సర్వే నెం.227 పోరంబోకు భూమి 353.35 ఎకరాలు..

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి అంటూ పిటిషనర్ సుజాత పలు అంశాలను ప్రాతినిధ్యంలో పేర్కొన్న పలు అంశాలను నోటీసులో పొందుపరిచారు..
బహదూర్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన పిటిషనర్ సుజాత, 2004లోని డబ్ల్యు.పి నెం. 22900 ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేశారని, హైకోర్టు 2009 సెప్టెంబర్ 9 నాటి ప్రొసీడింగ్ నెం.E5/5365/2001 ద్వారా తగిన విచారణ జరిపిన తర్వాత, 227/1లోని భూమి, ప్రభుత్వ భూమి అని, ఎటువంటి అనుమతులు ఇవ్వరాదని పేర్కొంటూ జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిందని పిటిషనర్ సుజాత 06 ఫిబ్రవరి 2025న సమర్పించిన ప్రాతినిధ్యం ద్వార కారణంగా తెలుస్తోందని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు..

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం బహదూర్‌పల్లి సర్వే నెం. 227 ప్రభుత్వ భూమిలో "కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌కి దుండిగల్ మున్సిపల్ అధికారులు హైకోర్టు ఉత్తర్వుల మేరకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.. తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 నిబంధనల ప్రకారం 7 ఫిబ్రవరి 2012 నాటి జీవో ఎంఎస్ నెం.168 లోని భవన నిర్మాణ నియమాల ప్రకారం సంబంధిత ఫంక్షన్ హాల్‌పై, పిటిషనర్ శివునూరి సుజాత శ్రీహరి అభ్యర్ధన మేరకు.. నాలుగు వారాల గడువులో చర్యలు చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది.. డబ్ల్యు.పి.నెం.6976 ప్రకారం 2025 మార్చి 6న తెలంగాణ హైకోర్టు ఆదేశానుసారం దుండిగల్
మున్సిపల్ నుండి నోటీసులు జారీ చేశారు.. నోటీసులు ఇవ్వడానికి గల కారణాలను మున్సిపల్ అధికారులు స్పష్టంగా పేర్కొన్నారు..227 ప్రభుత్వ భూమిలో "కమ్మ సంఘం ఫంక్షన్ హాల్"తో అక్రమంగా అద్దెలు వసూల్ చేస్తున్నారనే ఆరోపణలతో..! 2025 ఫిబ్రవరి 6న పిటిషనర్ సుజాత, రెస్పాండెంట్ 1, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, 2 మేడ్చల్ జిల్లా కలెక్టర్, 3,దుండిగల్ మున్సిపల్ కమిషనర్, 4 దుండిగల్ తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ. 'కమ్మ సంఘం ఫంక్షన్ హాల్'పై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించారని..! పిటిషనర్ సుజాత

హైకోర్టులో డబ్ల్యు.పి.నెం.6976 ద్వారా రిట్‌పిటిషన్ దాఖలు చేశారు.. 2025 ఫిబ్రవరి 6న పిటిషనర్ సమర్పించిన ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని 3వ ప్రతివాది మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశిస్తూ, పిటిషనర్ మరియు 5వ ప్రతివాది ఆరోపణలు సరైనవని తేలితే,మున్సిపల్ చట్టం 2019 ప్రకారం కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌పై చర్యలు తీసుకోవాలని సూచించినట్లు నోటీసులో పేర్కొన్నారు..

## 353.35 ఎకరాలు పోరంబోకు భూమిగా తహశీల్దార్ నోటీసు..

సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో 400 గజాల స్థలంలో "గడ్డం సాహితి రెడ్డి" అక్రమ షెడ్డు విషయంలో సర్వే నెం.227లో ఉన్న 353.35 ఎకరాలు పోరంబోకు భుమిగా దుండిగల్ తహశీల్దార్ నోటీసులు జారీ చేసినట్లు పిటిషనర్ సుజాత పేర్కొన్న విషయాన్ని సూచించారు.. సంబంధిత పోరంబోకు స్థలంలోనే కమ్మ సంఘం ఫంక్షన్ హాల్‌ని అనధికారిక నిర్మించి, భారీ మొత్తంలో అద్దెలు వసూలు చేస్తున్నారని, పేర్కొంటూ..! నిర్మాణం తొలగించి, భూమిని స్వాధీనం చేసుకోవడానికి వెంటనే చర్యలు చేపట్టాలన్న అభ్యర్ధన మేరకు హైకోర్టు ఆదేశాల దృష్ట్యా, మున్సిపల్ అధికారులు షోకాజ్ నోటీసులు ఇచ్చారు..

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు

- మొదటి పేజి తరువాయి

పిటిషన్ పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ భూములపై ఎలాంటి లావాదేవీలు జరపవద్దని స్పష్టం చేసింది. ప్రతివాదులుగా ఉన్న ప్రభుత్వంతో పాటు ఈడీ, సీబీఐ, పిటిషన్‌లో పేర్కొన్న అధికారులు, వారి కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేసింది. మహేశ్ అనే వ్యక్తి ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. నాగారం గ్రామంలోని భూదాన్ భూములను కొందరు ఉన్నతాధికారులు తమ పలుకుబడిని ఉపయోగించి, చట్టవిరుద్ధంగా బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, వారి కుటుంబసభ్యులను ప్రతివాదులుగా చేర్చారు.ఈ పిటిషన్‌పై జస్టిస్ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, భూదాన్ భూముల అక్రమాలపై ప్రభుత్వానికి, భూదాన్ బోర్డుకు గతంలో ఫిర్యాదు
చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు తేలాలంటే సీబీఐ లేదా ఈడీ వంటి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని కోరారు.వాదనలు విన్న న్యాయమూర్తి, ఈ అంశంపై సమగ్ర విచారణ అవసరమని అభిప్రాయపడ్డారు. దర్యాప్తు జరిగితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వ్యాఖ్యానించారు. తక్షణమే వివాదాస్పద భూములపై ఎలాంటి క్రయవిక్రయాలు గానీ, ఇతర లావాదేవీలు గానీ చేపట్టరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను హైకోర్టు జూన్ 26వ తేదీకి వాయిదా వేసింది.

# పాకిస్తానీలకు అన్ని వీసాలు రద్దు చేసిన భారత్.. ఏప్రిల్ 27నుంచి అమలు




**హైదరాబాద్ పెన్ పవర్:**పాకిస్తానీలకు అన్ని వీసాలను భారత్ రద్దు చేసింది. ఏప్రిల్ 27 లోపు దేశం విడిచి వెళ్లాలని డెడ్ లైన్ విధించింది. మెడికల్ వీసాలు ఏప్రిల్ 29 వరకు చెల్లుబాటులో ఉంటాయని తెలిపింది.

పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత సమావేశమైన సెక్యూరిటీ కేబినెట్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. టూరిస్టులపై దాడులకు పాల్పడిన ఏ ఒక్క టెర్రరిస్టును వదిలిపెట్టమని. వెతికి పట్టి శిక్షిస్తామని ప్రధాని మోదీ ప్రతిజ్ఞ చేశారు. భారతీయులు ఎవరూ పాకిస్తాన్‌కు వెళ్లవద్దని సూచించారు. పాకిస్తాన్‌లో ఉన్నవారు త్వరలో స్వదేశానికి తిరిగి రావాలని ఆదేశాలు జారీ చేశారు.

పాకిస్తాన్ జాతీయులు అందరూ దేశం విడిచి వెళ్లాలని కేంద్రం హెచ్చరించింది. వారికి సంబంధించిన అన్ని వీసాలను రద్దు చేసింది. ఇప్పటికే జారీ చేసిన వీసాలు ఏప్రిల్ 27 వరకు చెల్లుబాటు అవుతాయి. ఏప్రిల్ 29న రద్దు చేస్తామని తెలిపింది. పహల్గాం దాడి తర్వాత భద్రతా వ్యవహారాలా కేబినెట్ కమిటీ తీసుకున్న నిర్ణయాలకు కొనసాగింపుగా పాకిస్థాన్ జాతీయులకు వీసా సేవలను నిలిపివేయాలని నిర్ణయించిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. పాకిస్తాన్ లో ఉన్న భారతీయులు వీలైనంత వరకు తిరిగి రావాలని సూచించింది. అంతకుముందు 26 మంది టూరిస్టుల ప్రాణాలు బలిగొన్న అనాగరిక పహల్గాం ఉగ్రవాద దాడిపూ ప్రధాని మోదీ మాట్లాడుతూ.. గురువారం(ఏప్రిల్ 24) ఉగ్రవాదులకు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. 28 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి కారణమైన వారిని గుర్తించి ట్రాక్ చేసి శిక్షిస్తామని" ప్రతిజ్ఞ చేశారు. దాడి తర్వాత తన మొదటి బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. ఘటనపై దేశం మొత్తం విచారం వ్యక్తం చేస్తుందన్నారు. నేరస్థులపై నిర్ణయాత్మక చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. కలలోకూడా ఊహించని రీతిలో ఉగ్రవాదులపై చర్యలు ఉంటాయని అన్నారు. ఉగ్రవాదం భారతదేశ స్ఫూర్తిని ఎప్పటికీ విచ్ఛిన్నం చేయలేదని అన్నారు. ప్రతి ఉగ్రవాదిని,వారికి మద్దతు ఇచ్చేవారిని గుర్తించి, కనిపెట్టి శిక్షిస్తామని చెప్పారు. భారత భూభాగం అంచులదాకా తరమి కొడతామని అన్నారు.

# జమ్మూకాశ్మీర్ టూరిస్టు స్పాట్లకు స్పెషల్ సెక్యూరిటీ



**హైదరాబాద్ పెన్ పవర్:**పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత జమ్మూకాశ్మీర్ లో సాధారణస్థితి, భద్రతను తిరిగి నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఓ పక్కన టెర్రరిజంపై ఉక్కుపాదం మోపేందుకు సీరియస్ నిర్ణయాలు తీసుకుంటున్న కేంద్రప్రభుత్వం మరోవైపు జమ్మూకాశ్మీర్ లో సాధారణ పరిస్థితులను నొలకొల్పేందుకు చర్యలు చేపట్టింది. జమ్మూకాశ్మీర్ లోని ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో సెక్యూరిటీ బ్లాంకెట్ ఏర్పాటు చేస్తోంది. ఉగ్రదాడితో ఇప్పటికే జమ్మూకాశ్మీర్ లోని పర్యాటక ప్రాంతాలన్నీ టూరిస్టులు లేక బోసిపోయింది. స్థానికులకు ఉపాధిలేకుండా పోయింది.

పర్యాటకుల లేక ఆటో, క్యాబ్, దుకాణాలు,హొటళ్లు అన్ని మూసివేశారు. ఈ క్రమంలో స్థానిక ప్రజలకు, పర్యాటకులకు సెక్యూరిటీని పెంచి భద్రత భరోసా ఇచ్చింది.

# పార్ట్ టైం టీచర్ ల నిరసన

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీ పార్ట్ టైం టీచర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ డప్పుల మోతతో కలాల కవాతు అంటూ నిరసన వ్యక్తం చేసి ఆర్ట్స్ కళాశాల నుండి అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ వరకు ర్యాలీ నిర్వహించారు. యూనివర్సిటీ అధ్యాపక నియామకాలు పార్ట్ టైం టీచర్ల ఎక్స్పీరియన్స్ కు వెయిటేజ్ ఇవ్వాలన్నారు. యూనివర్సిటీ అధ్యాపక నియామకాల్లో పార్ట్ టైం టీచర్లకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పహల్గాం ఉగ్రదాడిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం..

# పాకిస్తానే సూత్రధారి.. భద్రతా వైఫల్యం ఉంది



**హైదరాబాద్ పెన్ పవర్:**పహల్గాం ఉగ్రదాడికి పాకిస్తానే సూత్రధారి అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆరోపించింది. ఉగ్రవాదులు మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుందని ఈ దాడులను ఖండిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (CWC) గురువారం (ఏప్రిల్ 24) ఓ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ ఘటనలో భద్రతా లోపం కూడా ఉందని, ఐక్యంగా ఇటువంటి దాడులను ఎదుర్కోవాలని పిలుపునిచ్చింది. పాకిస్తాన్ రూపొందించిన ఈ పిరికి పంద చర్య, ఉగ్రవాద చర్చ భారత దేశ గణతంత్ర విలువలపై ప్రత్యక్ష దాడి అని సీడబ్ల్యూ పేర్కొంది. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు హిందువులను లక్ష్యంగా చేసుకుందని పార్టీ తీర్మానం తెలిపింది. కాంగ్రెస్ ప్రధాని కార్యదర్శి కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి ఘోరంగా విఫలమైన భద్రతా వైఫల్యానికి, నిఘా లోపాలకు నిదర్శనం అని అన్నారు.

కేంద్ర హెూంశాఖ పరిధిలోని కేంద్ర పాలిత ప్రాంతంలో అటువంటి దాడికి దారితీసిని నిఘా వైఫల్యాలు, భద్రతా లోపాలపై సమగ్ర విశ్లేషణ అత్యవసరం అన్నారు. అమర్‌నాథ్ యాత్ర త్వరలో ప్రారంభం కానుంది.లక్షలాది మంది యాత్రికులు తీర్థయాత్రలో పాల్గొంటారు. కేంద్రం వెంటనే వారి భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించాలని CWC పేర్కొంది. ఎటువంటి ఆలస్యం లేకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలని సీడబ్ల్యూసీ కేంద్ర హెూంశాఖను కోరింది. యాత్రికుల భద్రతతోపాటు జమ్మూ కాశ్మీర్ ప్రజల జీవనోపాధి పర్యాటకంపై ఆధారపడి ఉంది. పూర్తి చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని CWC తీర్మానం చేసింది.

## సూర్యాపేటలో శంకర్ దాదా MBBS..

### ఫోర్జరీ సర్టిఫికేట్లతో డాక్టర్లు, రేడియాలజిస్టులు.. బయటపడిన బాగోతం

- మొదటి పేజీ తరువాయి

దబ్బులు కొట్టటి ఉత్తుత్తి సంతకాలతో సర్టిఫికేట్లు తయారు చేసి డాక్టర్లు అయిపోయారు. గురువారం (ఏప్రిల్ 24) వైద్య అధికారులు నిర్వహించిన సోదాల్లో ఫేక్ డాక్టర్ల బాగోతం బయటపడింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆకస్మిక తనిఖీ నిర్వహించడంతో ఫేక్ సర్టిఫికేట్లతో డాక్టర్లుగా, ల్యాబ్ అసిస్టెంట్లుగా చలామణి అవుతున్న సిబ్బంది బాగోతం బయట పడింది. గురువారం పలు ప్రైవేట్ హాస్పిటల్స్ ,స్కానింగ్ సెంటర్లు పై టీజీఎంసి దాడులు నిర్వహించారు అధికారులు. అర్హత లేకుండానే ఒక వ్యక్తి 15ఏండ్లుగా రేడియాలజిస్ట్ గా చలామణి అవుతున్నట్లు తెలిసి షాక్ కు గురయ్యారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. అర్హత లేని టెక్నీషియన్ ను డిఎంహెచ్ఓ కోటాచలం రెన్యూవల్ సైతం చేయడం చూసి అధికారులు విస్మయానికి గురయ్యారు. ఎటువంటి సర్టిఫికెట్ చూడకుండా గుడ్డిగా రెన్యూవల్ చేసినట్లు అధికారులు నిర్ధారించారు. అదేవిధంగా ఫోర్జరీ సర్టిఫికేట్ తో మరో డాక్టర్ చలామణి అవుతున్నట్లు గుర్తించారు. సూర్యాపేట జిల్లాలో వైద్య శాఖ పై అనేక ఆరోపణలు వస్తున్న క్రమంలో తనిఖీలు నిర్వహించారు.

### పాకిస్తాన్ బందీగా భారత జవాన్..

## సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ జవాన్‌ను బంధించిన పాక్

న్యూఢిల్లీ: పెన్ పవర్:పహల్గాం ఉగ్రదాడి ఘటనతో భారత్–పాక్ మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. భారత జవానును పాకిస్తాన్ బందీగా చేసుకుంది. భారత్, పాక్ సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ జవాన్‌ను పాక్ బంధించింది. తమ భూభాగంలోకి ప్రవేశించాడని పాక్ ఆరోపించింది. బీఎస్ఎఫ్ కానిస్టేబుల్?ను అక్రమంగా బంధించడంపై భారత్ మండిపడింది. బుధవారం ఫిరోజ్?పూర్ బోర్డర్ దగ్గర 182వ బెటాలియన్?కు చెందిన బీఎస్ఎఫ్ కానిస్టేబుల్ పీకే సింగ్ ప్రమాదవశాత్తూ బోర్డర్ దాటాడు. పాకిస్తాన్ రేంజర్లు బీఎస్ఎఫ్ జవాన్ పీకే సింగ్?ను బంధించారు. ఆ సమయంలో పీకే సింగ్ బీఎస్ఎఫ్ యూనిఫాం ధరించి సర్వీస్ రైఫిల్?తో ఉన్నారు. సరిహద్దు అవతల పొలం పనులు చేసుకుంటున్న రైతులకు తోడుగా ఉన్న పీకే సింగ్ ఒక చెట్టు కింద నీడలో కూర్చుని ఉండగా పాక్ రేంజర్లు ఆయనను బంధించారు. పీకే సింగ్ నిర్బంధంపై సరిహద్దులోని భద్రతా దళాల మధ్య సమావేశం కొనసాగుతోంది. బీఎస్ఎఫ్ జవానును తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని భారత్ స్పష్టం చేసింది. పహల్గాం ఘటన తర్వాత జరిగిన పరిణామాలతో భారత జవాను నిర్బంధం చర్చనీయాంశమైంది. ఏప్రిల్ 23న సాయంత్రం జవానును పాక్ నిర్బంధించింది. పర్యాటకులే లక్ష్యంగా జమ్మూకాశ్మీర్?లో టెర్రరిస్టులు తెగబడిన సంగతి తెలిసిందే. ఆర్మీ యూనిఫాంలో వచ్చి, మతం అడిగి మరీ కాల్పులు జరిపారు. దొరికినవాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్లు కాల్చి చంపేశారు. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న ఆ 'మినీ స్విట్జర్లాండ్?'.. కాల్పులతో దద్దరిల్లింది. ఎక్కడికక్కడ మృతదేహాలతో రక్తసిక్తమైంది. ఈ మారణహోమంలో 26 మంది ప్రాణాలు వదిలారు. మృతుల్లో పలువురు హనీమూన్?కు వచ్చిన దంపతులు ఉన్నారు. ఇద్దరు విదేశీయులు కూడా ఉన్నారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణానికి తామే పాల్పడ్డట్లు లష్కరే తోయిబా ఉగ్ర సంస్థకు చెందిన 'ది రెసిస్టెంట్? ఫ్రంట్' (టీఆర్?ఎఫ్?) ప్రకటించింది. ఈ ఘటనతో భారత్, పాక్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

## భారతీయ ముస్లింలకు అసదుద్దీన్ ఒవైసీ పిలుపు, పాకిస్తాన్‌పై ఆగ్రహం

హైదరాబాద్ పెన్ పవర్:జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిన నేపథ్యంలో, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఈ ఘాతుకాన్ని తీవ్రంగా ఖండిస్తూ, శుక్రవారం ప్రార్థనల సందర్భంగా ముస్లింలందరూ నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉగ్రదాడి అంశంపై కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలోనూ ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉగ్రవాదుల హేయమైన చర్యకు నిరసనగా రేపటి (శుక్రవారం) ప్రార్థనల్లో ముస్లింలు పాల్గొనాలని, ఆ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించాలని అసదుద్దీన్ ఒవైసీ కోరారు. తమ నిరసనను శాంతియుతంగా తెలియజేయాలని సూచించారు. పాకిస్తాన్ అన్ని నిబంధనలను తుంగలో తొక్కిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం పాకిస్తాన్ మీద ఎలాంటి చర్యలు తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొంటూ, ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏ మతమూ ఇలాంటి దాడులను సమర్థించదని, శాంతికి ప్రతీక అయిన ఇస్లాం మతం కూడా హింసకు, దాడులకు వ్యతిరేకమని ఆయన స్పష్టం చేశారు.


**అఖిలపక్ష సమావేశంలో భాగస్వామ్యం**

పహల్గాం ఉగ్రదాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వం గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ పార్టీల అగ్ర నేతలతో పాటు అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. ఈ భేటీలో ఉగ్రదాడి అనంతరం తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టే చర్యలకు తమ పార్టీ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా ఒవైసీ తెలియజేశారు. దేశ భద్రత విషయంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

### ఇండియా దెబ్బకు పాక్ స్టాక్ మార్కెట్లు ఢమాల్ .. 5 నిమిషాల్లోనే

## అతలాకుతలం.. ఇప్పట్లో కోలుకోవడం కష్టమే..

హైదరాబాద్ పెన్ పవర్:పహల్గాం ఉగ్రదాడిపై భారత్ ఘాటుగా స్పందించిన వేళ.. పాకిస్తాన్ స్టాక్ మార్కెట్లు అతలాకుతలం అయ్యాయి. పాక్ ఉగ్రవాదులు కశ్మీర్ లో పర్యాటకులను అత్యంత కిరాతకంగా చంపిన క్రమంలో.. పాక్ ను గట్టి దెబ్బ కొట్టేందుకు ఇండియా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. 26 మందిని చంపిన టెర్రర్ అటాక్ కు బదులుగా 5 సూత్రాల యాక్షన్ ప్లాన్ ఇంప్లిమెంట్ చేయడంతో పాకిస్తాన్ స్టాక్ ఎక్స్ చేంజ్ ఏ గురువారం (ఏప్రిల్ 24) కుప్పకూలింది. ఉదయం KSE-100 ఇండెక్స్ 2485.85 పాయింట్లు డ్రాప్ అయ్యి 1, 14, 740 కి చేరుకుంది. అంటే ఒకానొక సమయంలో 2.12 శాతం మార్కెట్ పతనం కావడం పాక్ ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేసింది. కరాచీ స్టాక్ ఎక్స్చేంజ్.. రోజంతా నష్టాలను చవిచూసి చివరలో కాస్త రికవరీ అవ్వడానికి ప్రయత్నించింది. చివరలో 997 పాయింట్లు రికవరీతో ట్రేడర్ల కొంత నష్టాల నుంచి బయటపడ్డారు. టెర్రర్ అటాక్ కు బదులుగా పాక్ కు గట్టి బుద్ధి చెప్పాలని భారత్ నిర్ణయించింది. ఇందులో భాగంగా 1960 సింధు నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని నిర్ణయించింది. బార్డర్ టెర్రరిజాన్ని అంతం చేసేందుకు పాక్ కఠిన చర్యలు తీసుకుని ఇండియాతో కలిసి వచ్చే వరకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని నిర్ణయించింది. దీని ప్రకారం సింధూ నదీ జలాలు పాక్ కు ఎక్కువమొత్తంలో చేరకుండా అడ్డుకునే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అదే విధంగా అట్టారీ-వాఘా బార్డర్



ను కూడా మూసివేయాలని భారత్ నిర్ణయించింది. పాక్ లో ఉన్న ఇండియన్స్ మే 1, 2025 లోపు సరైన ధృవపత్రాలను చూపించి భారత్ లోకి రావచ్చునని, అదే సమయంలో భారత్ లో ఉన్న పాకిస్తానీలు, రాయబార కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అందరూ భారత్ ను విడిచి వెళ్లాలని హెచ్చరించిన విషయం తెలిసిందే. అదేవిధంగా సార్క్ వీసా ( %ూాూా=జ ఎఱఅఱ%) మినహాయింపులో భాగంగా భారత్ లో ఉన్న పాకిస్తానీలు 48 గంటల్లో ఇండియా వదిలి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది భారత ప్రభుత్వం. అంతే కాకుండా దెబ్బకు దెబ్బ తీసుకుంటామని, పాక్ తగిన మూల్యం చెల్లించుకుంటుందని ప్రధాని మోదీ ప్రకటించడంతో పాకిస్తాన్ లో భయాందోళనలు మొదలయ్యాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి.

**ఇండియా మార్కెట్లలో ప్రాఫిట్ బుకింగ్:**

ఇండియన్ స్టాక్ మార్కెట్లు గురువారం ప్రాఫిట్ బుకింగ్ కు గురయ్యాయి. ఏడు సెషన్లలో వరుసగా రికార్డు స్థాయిలో పెరుగుతూ వస్తున్న మార్కెట్లలో.. ఇవాళ ప్రాఫిట్ బుకింగ్ జరిగింది. బీఎస్ఈ సెన్సెక్స్ 242 పాయింట్లు ఫాల్ అయ్యింది. అదే సమయంలో నిఫ్టీ 72.3 పాయింట్లు డౌన్ అయ్యి 24,256.65 దగ్గర క్లోజ్ అయ్యింది. గత ఏడు సెషన్లలో సెన్సెక్స్ 6,269 పాయింట్లు అంటే 8.48 శాతం లాభపడింది. నిఫ్టీ 1929.8 పాయింట్లు అంటే 8.61 శాతం పెరిగి ఇన్వెస్టర్లకూ, ట్రేడర్లకు వరుస లాభాలు తెచ్చిపెట్టాయి.

## భూ హక్కుల నమోదు ప్రక్రియ కోసం రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం: పెన్ పవర్:భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన భూభారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం నాడు కలెక్టర్ నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ మండలం నేలకొండపల్లిలో రెవెన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా బుధవారం వరకు గ్రామాలలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సుల నుంచి స్వీకరించిన దరఖాస్తుల స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు.ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తు వివరాలు, ఏలాంటి భూ సమస్యలు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. భూ భారతి కొత్త చట్టం ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ చట్టం అమలు పరిధిలో శాశ్వత పరిష్కారాలకు మార్గం సూచించారు. నేలకొండపల్లి మండలంలో భూ సమస్యలు పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. గత చట్టం కంటే కొత్త చట్టం లో మెరుగైన అంశాలు ఉన్నట్లు కలెక్టర్ అన్నారు.

# వీళ్లు బరితెగించేశారు : కరాచీ తీరంలో మిస్సైల్ పరీక్షలు చేస్తున్న పాకిస్తాన్



**హైదరాబాద్ పెన్ పవర్:**జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్ర దాడి తర్వాత.. ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పహల్గాంలో టూరిస్టులపై టెర్రరిస్టుల నరమేధం వెనక పాకిస్తాన్ దేశం ప్రమేయం ఉందని భారత్ బలంగా నమ్ముతుంది. ఈ క్రమంలోనే సరిహద్దుల్లో ఇండియా భద్రతా బలగాలను పెంచటంతోపాటు.. సైన్యాన్ని మోహరించింది. ఇదే క్రమంలో పాకిస్తాన్ మరింత కవ్వింపు చర్యలకు పాల్పడుతుంది. 2025, ఏప్రిల్ 24వ తేదీ.. పాకిస్తాన్ లోని కరాచీ తీరంలో.. పాక్ ఆర్మీ మిస్సైల్ టెస్ట్ నిర్వహించింది. ఇది ఉపరితలం నుంచి ఉపరితలం.. అంటే యుద్ధ విమానాల నుంచే ఈ మిస్సైల్స్ ను ప్రయోగించటం.. యుద్ధ విమానాల నుంచే ప్రత్యర్థులపై మిస్సైల్స్ దాడి చేయటం అన్న మాట. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత.. పాక్ ఆర్మీ.. ఈ మిస్సైల్ టెస్ట్ చేయటంతో సరిహద్దుల్లో ఉద్రిక్తతలను పెంచింది.దకరాచీ తీరంలో పాకిస్తాన్ మిస్సైల్ పరీక్షలను.. భారత్ నిశితంగా పరిశీలిస్తుంది. ఎలాంటి మిస్సైల్ టెస్ట్ చేసింది.. వాటి సామర్థ్యం ఏంటీ.. వాటి రేంజ్ ఎంత అనేది అంచనా వేస్తుంది. పాకిస్తాన్ మిస్సైల్ టెస్ట్ అనేది కవ్వింపు చర్యల్లో భాగంగానే చేస్తుందని.. పాక్ నుంచి వచ్చే ఎలాంటి దాడినైనా.. ఎలాంటి చర్యలను అయినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని భారత్ అంటోంది. కరాచీ తీరంలో పాకిస్తాన్ మిస్సైల్ టెస్టులను భారత ఏజెన్సీలు పరిశీలిస్తున్నాయి. శాటిలైట్ ఆధారంగా డేటా కలెక్ట్ చేయటంతోపాటు.. పాకిస్తాన్ కవ్వింపు చర్యల వెనక ఉద్దేశాన్ని అంచనా వేస్తున్నాయి. భారత్ ఆర్మీ సైతం.. పాక్ సరిహద్దుల్లోని ఆర్మీ క్యాంప్ లకు అదనపు బలగాలను తరలిస్తుంది. పాక్ మిస్సైల్ పరీక్షలతో రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణంతోపాటు.. యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.

# అక్రమ భూములపై ఆరోపణలు నిరాధారమైనవే

బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆయన తమ్ముడు, కాశినాయన మండల జడ్పిటిసి సభ్యుడు సత్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమపై వస్తున్న భూమి ఆక్రమణ ఆరోపణలను వారు ఖండించారు.

**"చర్యలకు సిద్ధంగా ఉన్నాం"**

"నా తమ్ముడు నాయనపల్లె పంచాయతీలో ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేశారని ఎవరికైనా నమ్మకమైతే, నిరూపిస్తే ఆ భూమిని వారికి వదిలేస్తాం," అని గోవిందరెడ్డి స్పష్టం చేశారు. అధికారులు విచారణ చేయాలన్న డిమాండ్ చేస్తూ, "జిల్లా కలెక్టర్ బద్వేలు, ఆర్డీవో ఎంక్వయిరీ జరిపి అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు" అని తెలిపారు.

**"రాజకీయ ప్రస్థానం, నిస్వార్థ సేవే మా బలం"**

తన రాజకీయ జీవితాన్ని గుర్తుచేసుకున్న గోవిందరెడ్డి గారు, "మేము 20 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్నాం. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, నా ఆధ్వర్యంలో 20 వేల ఎకరాల భూమి పంపిణీ జరిగింది. అందులో ఒక్క ఎకరా కూడా నా బంధువులకు గానీ, తమ్ముడికి గానీ ఇవ్వలేదు" అని తెలిపారు.

**"మీడియా కథనాలు అసత్యం"**

కొంతమంది మీడియా ప్రతినిధులు తప్పుడు కథనాలు ప్రచురించడం బాధాకరమని గోవిందరెడ్డి గారు అభిప్రాయపడ్డారు. "ఆంధ్రప్రభ విలేకరి మా తమ్ముడిని కలిసి '15 ఎకరాలు భూమి కావాలి' అని అడిగారు. మా తమ్ముడు ఆ అభ్యర్థనను తిరస్కరించడంతో, కక్షపూరితంగా కథనాలు రాస్తున్నారు," అని ఆరోపించారు. మా తమ్ముడు 300 ఎకరాలు ఆక్రమించాడని కొన్ని కథనాల్లో వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. ఎంక్వయిరీకి మేము సిద్ధంగా ఉన్నాం. నిజాయితీగానే ముందుకు సాగుతాం," అని గోవిందరెడ్డి స్పష్టం చేశారు

**"నాకు ఒక ఎకరా డీకే టి భూమి కూడా లేదు"**

"నాకు ఆక్రమించాలనే మతి ఉంటే, మా అన్నయ్య ఎమ్మెల్యేగా ఉన్న టైమ్‌లోనే చేసేవాడిని. కానీ నేడు నాకు ఒక డికెట్టు భూమి కూడా లేదు," అని సత్యనారాయణ రెడ్డి తేల్చిచెప్పారు.

# ఈత సరదా విషాదంగా మారకూడదు

**హైదరాబాద్ పెన్ పవర్:**వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు, సరదాకోసం, ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువలకు వెళుతుంటారు ఈత సరదా విషాదం కారాదని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. సెలవులు ఉన్నందున పిల్లలు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. ఈత సరదా విషాదంగా మారకూడదని సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా చిన్నారులను ఈత కొట్టడానికి పంపించడం ద్వారా ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు, కాలువల వద్దకు, కుంటలు వద్దకు, క్వారీ గుంతల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎస్పీ సూచించారు. ఈ వేసవికాలంలో జిల్లాలో ఈత కారణంగా

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలో అవగాహన కల్పించే విధంగా, ఈతకు వెళ్ళినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని,

పోలీసుశాఖతో ప్రజలంతా సహకరించాలని ఎస్పీ కోరారు.

# పోలీసుల అదుపులో పాత నేరస్థుడు

**కుత్బుల్లాపూర్ పెన్ పవర్:** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి లో ఇంటి తాళాలు పగలగొట్టి దొంగ తనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు వేణు కుమార్(26)ను పోలీసులు అరెస్టు చేసారు. ఏప్రిల్ 6న అపురూప కాలనీలోనీ ఓ ఇంట్లో దొంగతనం జరిగిందంటూ ఇచ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసారు. సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని పట్టుకుని,అతని వద్ద నుండి11లక్షల విలువైన 12తులాల బంగారు ఆభరణాలు,20తులాల వెండి,ఒక ద్వి చక్ర వాహనం స్వాదీనం చేసుకున్నారు.నిందితుడు తో సహకరించిన మరో వ్యక్తి సంపత్ సాయి పరారీలో ఉన్నాడని... వేణు కుమార్ గతంలో 44 దొంగ తనం కేసుల్లో నిందితుడనీ... పిడీ యాక్ట్ కింద జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు పోలిసులు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీడిమెట్ల సిఐ మల్లేష్ వివరాలు వెల్లడించారు.

## జగద్గురు శ్రీ శ్రీ శ్రీ అవధూత దిగంబర పద్మనాభ స్వామి వారి ఆశ్రమంలో చలివేంద్రం మరియు ఉచిత మజ్జిగ శిబిరం ఏర్పాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆళ్లగడ్డ శ్రీ లక్ష్మీ నరసింహ నగర్లో శ్రీ పద్మనాభ స్వామి వారి ఆశ్ర మం తరపున చలివేంద్రం మరియు ఉచిత మజ్జిగ శిబిరం కడప రో డ్డునఏర్పాటు చేయడం జరిగింది. ఎండలు ఎక్కువగా ఉండడంతో అటు ఇటు వెళ్తున్న ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మజ్జిగ త్రాగడం జరిగినది. ఆలయ కమిటీ మురళి,సంజీవ రాయుడు, శివారెడ్డి, మనోహర్, వెంకటసుబ్బయ్య, విజయ్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొనడం జరిగినది.

# రామరాజ్యాన్ని తలపించిన శోభన పాలన

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆళ్లగడ్డ నియోజకవర్గం లో రామ రాజ్యాన్ని తలపించిన భూమా శోభా నాగిరెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమం పార్టీలకతీతంగా అందించారని సీనియర్ టిడిపి నేత సూ రామ, టిడిపి స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు.దదివంగత మహా నాయకురాలు మాజీ శాసనసభ్యురాలు భూమా శోభ నాగిరెడ్డి గారి 11 వ వర్ధంతి సందర్భంగా శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలోని పెద్దమ్మ మోరీ సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శోభమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ప్రజలకు అండదండగా అభివృద్ధి ధ్యేయంగా రామరాజ్యం తలపించేలా ప్రజారంజకంగా పాలన అందించి చెరిగిపోని అభివృద్ధికి నాంది పలికారని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం కుల మత పార్టీలకు అతీతంగా తన సొంత కుటుంబంలా భావించి సంక్షేమ పథకాలు అందించారని సూర రామ, ఉల్లి వెంకటసుబ్బయ్య తెలిపారు. భూమా దంపతులను ఆదర్శంగా తీసుకొని నేడు భూమా అఖిలప్రియ గారు ఆళ్లగడ్డను ప్రగతి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ టిసి మెంబర్ కొత్తపేట జిక్రియా కొత్తపేట బి రహిమాన్ ఎం రసూల్ ఎం ఇర్ఫాన్ ఎంబిలాల్ సిహెచ్ నవీన్ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

## బేగంపేట్ లో రూ. 1కే గ్రాము ఆర్గానిక్ ఐస్ క్రీమ్ అందించే కొత్త ఔట్ లెట్ ప్రారంభించిన ఐస్ బర్గ్, ఐస్క్రీమ్ స్టోర్.

**ముఖ్య అతిథిగా హాజరై ఐస్ క్రీం రుచులు ఆస్వాదించిన ఆర్పీ పట్నాయక్**

**హైదరాబాద్ పెన్ పవర్:** మన దేశంలోనే మొట్టమొదటి, ఏకైక ఆర్గానిక్ క్రీమరీ అయిన ఐస్బర్గ్ ఆర్గానిక్ ఐస్ క్రీమ్స్ తన సేవలను విస్తరించింది. హైదరాబాద్ బేగంపేట్ లో మూడవ ఔట్ లెట్ ను ఘనంగా ప్రారంభించారు. స్టోర్ ప్రారంభోత్సవానికి సింగర్, నటుడు ఆర్పీ పట్నాయక్, సత్యనారాయణ %ఖుఎజూ%, మాధాపూర్ ట్రాఫిక్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు ఓపెనింగ్ సెరిమొనీకి హాజరయ్యారు.

## గుంటూరు పోలీసుల కస్టడిలో గొరంట్ల మాధవి

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి గుంటూరు పోలీసులు కస్టడిలోకి తీసుకున్నారు. కోర్టు ఇచ్చిన కస్టడీ ఉత్తర్వులను సెంట్రల్ జైలు అధికారులకు అందించి.. కస్టడీకి తీసుకున్నారు. రెండు రోజుల కస్టడీ కోసం రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి ప్రత్యేక వాహనంలో గోరంట్ల మాధవ్‌ను తీసుకుని ఎస్కార్ట్ సిబ్బంది గుంటూరుకు బయలుదేరి వెళ్లారు. రిమాండ్ ఖైదీగా ఉన్న గోరంట్లను ఇవాళ, రేపు గుంటూరు పోలీసులు కస్టడీ తీసుకున్నారు.

## ఒలంపియాడ్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన: ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి:

**హైదరాబాద్ పెన్ పవర్:** కరీంనగర్ జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్ పమేల సత్పతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ కోచింగ్ లో భాగంగా రామడుగు మండలం వెదిర లోని ఆల్ఫోర్స్ హై స్కూల్లో ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను నిర్వాహకులు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి నరేందర్ రెడ్డి ఆల్ఫోర్స్ వారి ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. విద్యార్థులకు 21 రోజులపాటు ఉచిత భోజనం వసతితో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే చక్కటి ప్రణాళికలతో కార్యక్రమాన్ని రూపొందించినట్లు నిర్వాహకులు నరేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటి దశలో 350 మంది విద్యార్థులలో 80 మంది విద్యార్థులు ఎంపికైనరని ఆ ఎంపికైన వారిలో రెండో దశలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.

## పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళ్ళు

**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గురువారం సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఎఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎంపిలు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ ఉగ్రదాడిలో 28 పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా..పలువురు తీవ్రంగా గాయపడ్డారు.కాగా, జపాన్ పర్యటన ముగించుకుని నిన్న సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ చేరుకున్న సిఎం రేవంత్ కు పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.

# యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయా?..అరేబియా జలాల్లోకి INS విక్రాంత్



**హైదరాబాద్ పెన్ పవర్:**పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్ మధ్య సంబంధాలు పూర్తి చెడిపోయాయి. ఉగ్రదాడి వెనక పాకిస్తాన్ హస్తం ఉందని భారత్ మండిపడుతోంది. ప్రతికారం తీర్చుకుంటామని హెచ్చరించింది. ఇప్పటికే పాకిస్తాన్ దౌత్య సంబంధాలు తెంచుకుంది. పాక్ దేశీయులు ఇండియా విడిచి వెళ్లాలని వీసాలు రద్దు చేసింది. సింధుజలాలపై ఆంక్షలు విధించింది. అన్ని రకాల ట్రేడింగ్స్ ను రద్దు చేసుకుంది. భారత్ నిర్ణయంతో పాకిస్తాన్ కూడా అన్ని రకాల ట్రేడింగ్స్ రద్దు చేసుకుంది. పాక్ లో ఉన్న భారతీయులను ఇండియాకు వెళ్లిపోవాలని చెప్పింది.. దీంతోపాటు యాంటీ మిస్సైల్ డిఫెండర్ అయిన %×చీూ% విక్రాంత్ ను అరేబియా సముద్ర జలాల్లోకి ప్రవేశపెట్టడం.. ఇదంతా చూస్తుంటే భారత్, పాక్ మధ్య యుద్ధం రాబోతుందా అంటే అవుననే తెలుస్తోంది.

పహల్గాం ఉగ్రదాడిపై గురువారం ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అమాయకపు టూరిస్టుల ప్రాణాలు తీసిని ఏ ఒక్క టెర్రరిస్టులను, వారికి మద్దతిస్తున్న వారిని వదిలిపెట్టబోమని శపథం చేశారు. ఈ క్రమంలో సెక్యూరిటీలో కేబినెట్ కమిటీలో కూడా కీలకమైన నిర్ణయాలు తీసుకున్నారు. ఏప్రిల్27 వరకు భారత్?లో ఉన్న పాకిస్తానీయులకు డెడ్?లైన్ విధించారు. 29 వరకు భారత్ లో ఉన్న పాకిస్తానీయులు పూర్తిగా భారత్ విడిచిపెట్టి వెళ్లిపోవాలని తెలిపింది. పాక్ లో ఉన్న భారత్ హైకమిషనర్లను ఇండియాకు రావాలని కోరింది. పహల్గామ్ దాడి తర్వాత భారతదేశం తీసుకున్న కఠిన చర్యలకు పాకిస్తాన్ అరేబియా సముద్రంలో కాల్పుల విన్యాసాలు ప్రారంభించింది. పాకిస్తాన్ చర్యకు ప్రతిస్పందనగా భారత నావికాదళం విమాన వాహక నౌక %×చీూ% విక్రాంత్‌ను సముద్రంలో దింపింది. ఐఎన్ఎస్ విక్రాంత్‌లో మిగ్-29కె ఫైటర్ జెట్‌లు, దాడి హెలికాప్టర్లు మోహరించారు. పహల్గామ్ ఊచకోత తర్వాత భారతదేశం తీసుకున్న చర్యకు భయపడిన పాకిస్తాన్..గ్వాదర్ ఓడరేవు సమీపంలో క్షిపణి కాల్పుల విన్యాసాలు ప్రారంభించింది. దీనికి ధీటుగా ఐఎన్ఎస్ విక్రాంత్ నావికాదళానికి చెందిన కార్వార్ నావల్ బేస్ నుంచి బయలుదేరి అరేబియా సముద్రం వైపు వెళుతున్న ఫొటోలను ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ వెల్లడించింది.

దేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ విక్రాంత్ 262 మీటర్ల పొడవు, 59 మీటర్ల వెడల్పుతో ఉంటుంది. ఇది 40 యుద్ధ విమానాలను స్వయంగా మోసుకెళ్లగలదు. %×చీూ% విక్రాంత్ జనరల్ ఎలక్ట్రిక్ లో శక్తివంతమైన టర్బైన్లతో అమర్చబడి ఉంది. ఈ యుద్ధనౌకలో 2 స్క్వాడ్రన్ల మిగ్ 29 ఫైటర్ జెట్‌లు ,10 క్కామవ్ కా-31 హెలికాప్టర్లు ఉన్నాయి. ఈ విమాన వాహక నౌక స్ట్రైక్ ఫోర్స్ పరిధి 1500 కి.మీ. ఇందులో 64 బరాక్ క్షిపణులతో ఉన్నాయి. ఇవి ఓడ నుండి గగనతలానికి దాడులు చేయగలవు. %×చీూ% విక్రాంత్ దాని బలం ,సామర్థ్యాల కారణంగా ప్రపంచంలోని టాప్-10 విమాన వాహక యుద్ధనౌకలలో ఒకటిగా ఉంది.

# భారత్ Vs పాకిస్తాన్ వాణిజ్య యుద్ధం: రెండు దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతుల లిస్ట్ ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:**పహల్గాం ఉగ్రదాడి తదనంతర పరిణామాలు ఇండియా, పాక్ మధ్య యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. సింధు జలాల ఒప్పందం రద్దు చేసుకుని పాక్?ను భారత్ కోలుకోలేని దెబ్బ కొట్టింది. పాకిస్తాన్ కూడా భారత్ నిర్ణయాలపై ప్రతీకార చర్యలకు దిగింది. భారత్?తో వాణిజ్యాన్ని రద్దు చేసుకుంటున్నట్లు పాకిస్తాన్ తాజాగా ప్రకటించింది. పాకిస్తాన్, భారత్ మధ్య 2024లో 1200 మిలియన్ డాలర్ల ట్రేడ్ జరిగింది. భారత్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు ప్రస్తుతం పూర్తి తెగిపోయాయి. భారత్ విధిస్తున్న ఆంక్షలకు పోటీకు పాకిస్తాన్ దేశం అధికారికంగా ప్రకటనలు విడుదల చేసింది. భారతదేశంలో అన్ని రకాలుగా తెగతెంపులు చేసుకుంటున్నట్లు వెల్లడించింది. అధికారికంగా ఇక నుంచి భారత్ నుంచి వాణిజ్య సంబంధాలు కూడా బంద్ చేస్తున్నామని పాక్ హైలెవల్ కమిటీ మీడియాకు వెల్లడించింది. భారతదేశం నుంచి ఎగుమతులు, దిగుమతులను బ్యాన్ చేసుకుంటున్నామని.. మూడో దేశాల నుంచి జరిగే వాణిజ్య లావాదేవీలనూ నిలిపివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించింది. ఇంతకీ భారత్ నుంచి పాకిస్తాన్ దేశానికి ఎగుమతి అయ్యేవి ఏంటీ.. పాక్ నుంచి ఇండియా దిగుమతి చేసుకునేవి ఏంటీ అనేది వివరంగా తెలుసుకుందాం..

**పాకిస్తాన్‌కు భారత్ ఎగుమతి చేస్తున్న వస్తువులు:**

ప్రధానంగా పత్తి
ఫార్మాసూటికల్ ఉత్పత్తులు
ఆర్గానిక్ కెమికల్స్
పంచదార
ప్లాస్టిక్ ఉత్పత్తులు
ఫర్టిలైజర్స్
అల్యూమినియం
ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ ఎక్విప్ మెంట్
రబ్బరు
కాపర్
కాఫీ, తేయాకు
ప్రింటెడ్ బుక్స్, న్యూస్ పేపర్స్
సిరామిక్ ఉత్పత్తులు
వాచ్‌లు, గోడ గడియారాలు
జింక్
డైరీ ఉత్పత్తులు, కోడి గుడ్లు, తేనె
సిల్క్
వెంట్రుకలు, పక్షుల తోలు, ఆర్టిఫిషియల్ ఫ్లవర్స్

పాకిస్తాన్ నుంచి భారత్ దిగుమతి చేసుకుంటున్న వస్తువులు:

సిమెంట్, బిల్డింగ్ మెటీరియల్స్
టెక్స్‌టైల్స్‌కు సంబంధించిన ముడి పదార్థాలు
కర్జూరాలు, మామిడి పండ్లు, భారత్‌లో ఉల్లి, టమాటాకు కొరత ఏర్పడినప్పుడు పాక్ నుంచే దిగుమతి
కెమికల్స్, ఇండస్ట్రియల్ ఉత్పత్తులు
స్పోర్ట్స్ వస్తువులు, క్రికెట్ బ్యాట్లు, బంతులు, గ్లౌవ్స్.. ఇతరత్రా..

# రేవంత్ పాలనలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం



హైదరాబాద్: పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమే కాదు గ్రామ స్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మగాంధీ కన్న కలలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్న వేళ, పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన, పల్లెప్రగతి ని గుర్తుచేసుకోవాల్సిన సందర్భమిది అని తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. సమైక్యపాలనలో దశాబ్దాలపాటు దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం, అనితర సాధ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అభివర్ణించారు.

కేసీఆర్ హయాంలో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారాయి

సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివిల్లైందని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేసుకున్నారు. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారిందని కొనియాడారు. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప చెత్త కంపు లేని పరిస్థితి ఉందని చెప్పారు. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇళ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురుగు కాల్వల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం చూపామని అన్నారు. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతన లేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామస్వరాజ్యంలో ఓ స్వర్ణయుగమని తెలిపారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి గ్రామాన్ని మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చారని. ఇది కేసీఆర్ విజన్ అని మాజీ మంత్రి కేటీఆర్ ఉద్ఘాటించారు.

గ్రామాల్లో కనీస వసతులు కరువు,

దేశంలో మూడు శాతం జనాభా ఉన్న తెలంగాణ పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నాడు పదేళ్లపాటు మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోందని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పిందని విమర్శించారు. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవని అన్నారు. గ్రామాల్లో కనీస వసతులు లేవన్నారు. పల్లెప్రజలకు గుక్కెడు మంచినీళ్ల దిక్కు లేవని చెప్పారు. చివరికి పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు, మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదని అన్నారు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి కర్రుగాల్చి వాత పెడతారని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

# వరంగల్ జిల్లాలో 14 మంది మావోయిస్టులు లొంగుబాటు

హైదరాబాద్ పెన్ పవర్:

వరంగల్ జిల్లా కేంద్రంలో 14 మంది మావోయిస్టులు గురువారం లొంగిపో యారు. పోలీసులు ఎదుట లొంగిపోయిన వారిని ఐజి చంద్రశేఖర్ రెడ్డి, మీడియా ముందుకు తీసుకువచ్చారు. ఒక్కొక్క మావోయిస్టు కు రూపాయలు 25 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ. నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని ఆయన సూచిం చారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలి వేసేలా చేయడమే మా ఉద్దేశం ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయిన సహకారం అందిస్తాం జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఐజి చంద్రశేఖర్ రెడ్డి, తెలిపారు.

లొంగిపోయిన వారి పేర్లు:

ఏవో బిఎస్ జెడ్ సి, డివిజన్ గాలికొండ ఏరియా కమిటీ సభ్యుడు మడవి అంద రాజేష్, మరియు కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి, ఉదయ్ కి చెందిన ప్రొటెక్షన్ టీం ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి, డివిజన్ కమిటీ సభ్యులు మరకం హిడుమే, మడకం జోగి, కోవాసి జోగి, పోడియం భూమిక, సోడి కోసి వెన్నెల, సోడి బుద్రి బద్రి, మడవి పూజే, హేమ్లా సోను, సోడి రమేష్ భీమా మిలిషియా సభ్యులు అట్టం బుద్ర, కోవాసి ఇడుమ, కోర్సా లాలు, హేమ్లా సుక్కు అర్జున్, కోర్సా సుక్కు లొంగిపోయినవారు.

ఛత్తీసగఢ్, ఒరిస్సా రాష్ట్రాల లో పలు విధ్వంసకర సంఘటనలలో, పోలీసు లపై దాడి చేసిన ఘటనల లో, ఇన్ఫార్మర్ల నెపంతో హత్య చేసిన సంఘట నలలో పాల్గొన్నారు.

# రామయ్య పల్లెలో జై బాపు జై భీమ్ జై సంహిదాన్

హైదరాబాద్ పెన్ పవర్: పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామయ్య పల్లి గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అంటూ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ నినదించారు.. రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపన్న మరియు రామయ్య పల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారీ ర్యాలీలో లిమంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఫోటోలు, రాజ్యాంగం పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ప్రజలకు రాజ్యాంగం విలువను తెలుపుతూ మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ర్యాలీ నిర్వహించారు.

**ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ....**

కేంద్ర బీజేపీ పాలనలో రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం హక్కులను కాలరాస్తు, మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతి సిద్ధాంతాలను విస్మరిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని దేశ సమగ్రతను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదముతో పెద్ద ఎత్తున ఉద్యమిద్దమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ గారు పిలుపునిచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం అంటే ప్రధాని మోదీకి ఏమాత్రం విలువ లేదని, అందుకే పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను కించపరచే విధంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారని మంథని బ్లాక్ ఆధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మండిపడ్డారు. భారత రాజ్యాంగం అంటే బీజేపీ దృష్టిలో పుస్తకం మాత్రమేనని, కానీ తమ దృష్టిలో రాజ్యాంగం అంటే పవిత్ర గ్రంథం అని పేర్కొన్నారు. దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తయిన

సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసమే 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. పేదలంటే మోదీకి పట్టింపే లేదని, ఆయన ధ్యాసంతా దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడంపైనే ఉందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ధ్వజమెత్తారు.

లిఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు బావు రాజమల్లు యాదవ్,యూత్ అసెంబ్లీ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు మోత్కూర్ అవినాష్ గౌడ్,మాజీ సర్పంచ్ రామ్మూర్తి,మాజీ జడ్పీటీసీ గట రమణ రెడి ,మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బుద్దార్తి బుచ్చయ్య,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య,మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్,మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్,గొర్రె నరేష్ యాదవ్,పుల్లల కొమురయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్,ఆరెల్లి మహేందర్ గౌడ్,దేవునూరి రాజేష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## తిరుమలలో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడితో తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అలిపిరి తనిఖీ కేంద్రంతో పాటు ఘాట్‌రోడ్డులో పలు చోట్ల భద్రతా సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను, అందులోని లగేజ్‌లను తనిఖీ చేస్తున్నారు. ఉగ్రముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో సోదాలు ముమ్మరం చేశారు. పహల్గామ్ దాడి నేపథ్యంలో తిరుమలలో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముష్కరులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని కేంద్ర ఇంటలిజెన్స్ హెచ్చరిక చేసిన నేపథ్యంలో తిరుమలకు వస్తున్న భక్తులను అందరినీ కూడా భద్రతా సిబ్బంది తనిఖీ చేస్తోంది. అలిపిరి వద్ద నుంచే భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, భక్తులను కూడా సెర్చ్ చేసిన తర్వాతే తిరుమలకు అనుమతిస్తున్నారు.మరోవైపు తిరుమల ఘాట్ రోడ్డు, తిరుమలలో కూడా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పలు చోట్ల సోదాలు చేపడుతున్నారు. భక్తుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ.. అందులో ఏదన్నా అనుమానంగా వస్తువులు కనిపిస్తే భక్తులను విచారించిన తర్వాతే వారిని విడిచిపెడుతున్న పరిస్థితి. అటు తిరుమలలో కూడా గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం వద్ద కూడా భద్రతను పెంచడంతో పాటు అక్కడ ఆక్టోపస్ సిబ్బందితో పహారా కాసేలా ఏర్పాట్లు చేశారు. పహల్గామ్‌లో జరిగిన దాడి నేపథ్యంలో తిరుమల మొత్తం కూడా హైఅలర్ట్ జారీ చేశారు. తిరుమలకు వచ్చే భక్తులను తనిఖీ చేస్తూ ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

## సంక్షోభంలో పహల్గాం పర్యాటకం.. జీవనాధారం కోల్పోయిన స్థానికులు

**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు.పహల్గాంలో పర్యాటక పరిశ్రమే స్థానికులకు బతుకుదెరువు. అక్కడి స్థానికుల్లో వివిధ దుకాణాల ద్వారా పర్యాటకులకు అవసరమైన వస్తువులను విక్రయిస్తూ కొందరు, హోటల్‌లు, రెస్టారెంట్‌ల ద్వారా పర్యాటకులకు భోజనం, బస సౌకర్యాలు కల్పిస్తూ మరి కొందరు జీవిస్తున్నారు. వారి దగ్గర వివిధ పనులు చేస్తూ పలువురు కూలీలు, కార్మికులు ఉపాధి పొందుతున్నారు.ఉగ్రవాదుల దాడితో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. పర్యాటకులంతా పహల్గాం నుంచి తిరిగి వెళ్లిపోయారు. పలువురు స్థానికులు కూడా సురక్షిత ప్రాంతాలకు తిరిగి వెళ్లారు. దాంతో అక్కడి దుకాణాలు, హోటళ్లు మూతపడ్డాయి. దాంతో పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము బతికేదెలా అని వారు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితి తమకు గతంలో ఎన్నడూ ఎదురుకాలేదని అవేదన వ్యక్తంచేస్తున్నారు.కాగా, గత మంగళవారం మధ్యాహ్నం ఐదుగురు ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా నరమేధం సృష్టించారు. విహారయాత్రకు వచ్చిన మహిళలు, పిల్లలను విడిచిపెట్టి పురుషులను కాల్చిచంపారు. అనంతరం తాపీగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ కాల్పుల్లో మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది.

# శ్రీరామ నవమి మాత్రమే కాదు... సీతా నవమి కూడా ఉంటుందని తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:**మనలో చాలామందికి శ్రీరామ నవమి గురించి తెలుసు కానీ, సీతా నవమి కూడా ఉంటుందని తెలియదు. మహా సాధ్విగా పేరుగాంచిన సీతమ్మ తల్లి వారు భూమీమ్మద అవతరించిన రోజే సీతా నవమిగా చెలామణీలోకి వచ్చింది. ఈ పవిత్రమైన రోజును హిందువులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. వైశాఖ మాసంలోని శుక్ల పక్ష నవమి తిథి నాడు ఈ పండుగ వస్తుంది. ఈ సంవత్సరం మే 5వ తేదీన సీతా నవమి వేడుకలు జరగనున్నాయి.



**దాంపత్య జీవితంలో సామరస్యం కోసం**

సీతా నవమి రోజున శ్రీరాముడిని, సీతాదేవిని భక్తితో ఆరాధించడం వల్ల దంపతుల మధ్య అన్యోన్యత పెరుగుతుందని, వైవాహిక జీవితంలో సామరస్యం వెల్లివిరుస్తుందని భక్తులు నమ్ముతారు. ముఖ్యంగా మహిళలు ఈ రోజున సీతాదేవికి పవిత్ర వస్తువులను (గాజులు, కుంకుమ, పూలు వంటివి) సమర్పించడం అత్యంత శ్రేయస్కరం. ఇలా చేయడం వల్ల గృహంలోని సకల దుఃఖాలు, కష్టాల భయాలు తొలగిపోతాయని విశ్వాసం. భార్యాభర్తలు కలిసి ఈ పూజను నిర్వహించడం వల్ల వారి మధ్య ప్రేమ, అనురాగాలు బలపడి, కుటుంబంలో శాంతి, సంతోషాలు నెలకొంటాయని భక్తుల భావన.

**వ్యాపారాలకు అనుకూల సమయం**

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, ఈ సంవత్సరం సీతా నవమి నాడు 'వృద్ధి యోగం', 'వణిజ కరణం' అనే రెండు శుభ యోగాలు సంభవిస్తున్నాయి. వృద్ధి యోగం పేరుకు తగ్గట్టే అభివృద్ధి, విస్తరణకు సూచిక కాగా, వణిజ కరణం వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు అనుకూలమైనదిగా పరిగణిస్తారు. ఈ రెండు శుభ సమయాల కలయిక వల్ల, సీతా నవమి రోజున వ్యాపార సంబంధిత నిర్ణయాలు తీసుకోవడానికి, కొత్త ఒప్పందాలు కుదుర్చుకోవడానికి, పెట్టుబడులు పెట్టడానికి చాలా మంచిదట. ఈ రోజున ప్రారంభించిన పనులు విజయవంతమై, పురోగతిని సాధించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని భక్తులు విశ్వసిస్తారు.

**శుభ సమయ వివరాలు**

వేద పంచాంగం ప్రకారం, వైశాఖ శుక్ల పక్ష నవమి తిథి మే 5వ తేదీ ఉదయం 7:35 గంటలకు ప్రారంభమవుతుంది. ఇది మరుసటి రోజు, మే 6వ తేదీ ఉదయం 8:39 గంటలకు ముగుస్తుంది. హిందూ సంప్రదాయంలో సూర్యోదయంతో ప్రారంభమయ్యే తిథిని (ఉదయ తిథి) పరిగణనలోకి తీసుకుంటారు కాబట్టి, సీతా నవమి పండుగను మే 5వ తేదీనే జరుపుకోవాలని పండితులు స్పష్టం చేస్తున్నారు. ఈ పవిత్రమైన రోజున సీతారాములను ఆరాధించి, వారి అనుగ్రహం పొందాలని వారు సూచిస్తున్నారు.

# పాకిస్థాన్, భారత్ మధ్య ఉన్న సింధూ జలాల ఒప్పందం రద్దు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 24 పెన్ పవర్:** జమ్మూకశ్మీర్‌లోని పెహ ల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను కాల్చి చంపిన నేపథ్యంలో.. భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకున్నది. పాకిస్థాన్, భారత్ మధ్య ఉన్న సింధూ జలాల ఒప్పందాన్నిరద్దు చేసింది. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పాకిస్థాన్‌ను ఏ రకంగా ఇబ్బంది పెడుతుందో. తుపాకులతో చెలరేగిన ఉగ్రవాదుల చర్యలకు నిరసనగా నీటి ఒప్పందాన్ని రద్దు చేయడం ఎంత వరకు సమంజసం అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరుగుతాయన్న సంకేతాలు వినిపిస్తున్నాయి. నిజానికి వందల.. వేలఏళ్లు సింధూ పరివాహక ప్రాంతం ఎన్నో నాగరికతలకు ప్రాణం పోసింది. కానీ ఇప్పుడు అణ్వాయుధ సామర్థ్యం కలిగిన రెండు దేశాల మధ్య వైరం ఆ నదీ జలాల అంశాన్ని కొత్త దశకు తీసుకెళ్తున్నది.1960లో కుదిరిన సింధూ జలాల ఒప్పందానికి కట్టుబడి ఉండబోమని భారత్ ప్రకటించిన నేపథ్యంలో పాకిస్థాన్‌కు ఆ నిర్ణయం వల్ల జరిగే నష్టం ఏంటో తెలుసుకుందాం. గత 60 ఏళ్లుగా రెండు దేశాల మధ్య పలుమార్లు యుద్ధాలు జరిగాయి. అనేక సందర్భాల్లో దౌత్య సంబంధాలు తెగిపోయాయి. భారత్ తీసుకున్న తాజా నిర్ణయం రెండు దేశాలను ఎలా ముందుకు తీసుకెళ్తుందన్నది ఆసక్తిగా మారింది. అత్యంత విలువైన నీటి వనరుల ఒప్పందాన్ని రద్దు చేయడం అంటే పాకిస్థాన్‌ను మరింత ప్ర మాదంలోకి నెట్టివేయడమే అవుతుంది. సింధూ నీటి ఒప్పందం రద్దు వల్ల పాకిస్థాన్ నదులు, పంటలు, ప్రజలు, విధానకర్తలు ఎటువంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందో ఇప్పుడే అంచనా వేయడం కష్టం.భారత్ ఒక్కసారిగా పాకిస్థాన్‌కు నీటి సరఫరాను ఆపేయగలుగుతుందా. ఈ ప్రశ్నకు తక్షణమే సమాధానం దొరకదు. కానీ క్రమంగా నీటి వ్యవస్థ సన్నగిల్లుతుంటే, అప్పుడు ప్రతి రోజూ ఆ నీటిపై ఆధారపడే లక్షలాది మంది మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.1960 నాటి ఒప్పందంతో సింధూ నదికి చెందిన ఆరు ఉపనదుల్లో మూడు పాకిస్థాన్, మూడు భారత్‌కు దక్కాయి. రావి, బీస్, సట్లజ్ నదుల వాటా ఇండియాకు, ఇండస్, జీలం, చీనాబ్ నదులు వాటా పాకిస్థాన్‌కు వెళ్తుంది.సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం అంటే నీటిని తక్షణమే ఆపేస్తారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కానీ వాస్తవానికి ఇది పరిస్థితి కాదు. రేపటి నుంచే నీటి ప్రవాహం ఆగిపోతుందన్న ఉద్దేశం కాదు. సింధూ, జీలం, చీనాబ్ నది నీరు పాకిస్థాన్‌కు వెన్నుముక వంటిది. పాక్‌లోని వ్యవసాయ రంగానికి, పట్టణాలకు, విద్యుత్తు వ్యవస్థకు ఈ నీరే జీవాధారం. అయితే ఒకవేళ ఆ నీరుకు ఏదైనా సమస్య వస్తే మాత్రం ఇబ్బందే. ఎందుకంటే ఈ నీటికి మరో ప్రత్యామ్నయం లేదు కాబట్టి.పాకిస్థాన్‌లో వ్యవసాయం విస్తీర్ణంగా జరుగుతుంది. ప్రపంచ దేశాల్లో పాక్ ఇరిగేషన్ సిస్టమ్ కూడా ముఖ్యమైందే. అక్కడ వ్యవసాయం దాదాపు పశ్చిమ నదులైన సిందూ, జీలం, చీనాబ్ నీటిపైనే ఆధారపడి ఉంటుంది. ఆ నీటి ప్రవాహ మార్గాల్లోనే రైతులు తమ వ్యవసాయ పనులు చేస్తుంటారు. దశాబ్ధాల క్రితమే కెనాల్ వ్యవస్థను అక్కడ రూపొందించారు.

అయితే సిందూ నది ఒప్పందం రద్దు వల్ల నీటి ప్రవా హంలో ఏదైనా చిన్న తేడా వచ్చినా..అప్పుడు నీటి వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యే అవకాశాలు ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు.వాస్తవానికి ఒకేసారి నీటిని ఆపడం కుదరదు. కానీ నీటి ప్రవాహంలో చిన్న మార్పులు చేస్తే సమస్యలు స్టార్ట్ అయ్యే అవకాశాలు ఉంటాయి. గోధుమ పంట వేసిన సమయంలో ఆలస్యంగా నీరు అందితే అప్పుడు సమస్య ఉత్పన్నం కావొచ్చు. నీటి ప్రవాహం తగ్గే డ్రై వింటర్ సీజన్‌లో.. మరింత నీటి కొరత ఏర్పడితే అప్పుడు రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. సమ యానికి నీరు అందకపోతే పంట దిగుబడి తగ్గుతుంది, దాంతో ధరలు పెరిగే అవకాశం ఉం టుంది.నిజానికి సింధూ డెల్టాలో తాజానీటి ప్ర వాహం తగ్గింది. ఒకవేళ నీరు మరింత తగ్గితే అప్పుడు ఆ నీటి ప్రవాహంపై ఆధారపడే వారు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.